31వ వసంతంలోకి


# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

మంగళవారం 7 ఏప్రిల్ 2026 పేజీలు : 8

## అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 6 :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించడమే తమ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమా నికి కట్టుబడి ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ-పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి -2లో

## గ్రామాలకు వచ్చి

# ప్రజాసమస్యలు పరిష్కరిస్తా

**-సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరిలక్ష్మణ్‌కుమార్**





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 6 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్య క్రమంలో భాగంగా నియోజక వర్గం లోని ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరిలక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్, ఎండపల్లి ఉమ్మడి మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మీ, సీఎం సహాయనిది లబ్ధిదారులకు వెల్గటూర్ ఎంపీడీఓ కార్యాలయంలో చెక్కుల పంపిణి చేసిన అనంతరం మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలోఇచ్చినఆరుగ్యారంటీల్లోనాలుగు గ్యారంటీలు అమలు చేస్తు న్నామని మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేయాలని ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన తర్వాత పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యలు పరిష్కరించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారం -2లో



## యువత సరైన దిశలో

# నడిచేందుకు క్రీడలు దోహదం



**మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**

**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 6:** దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే దాగి ఉందని ఆ యువత సరైన దిశలో నడిపించాలంటే క్రీడలు అత్యంత అవసరమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన ధ్రువ బాక్స్ క్రికెట్,ఇండోర్ షటిల్ కోర్టును ప్రారంభించి క్రీడా పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు వెళ్లకుండా,విద్యార్థులు మొబైల్ ఫోన్లకు కు అలవాటు కాకుండా నిర్వాహకులు జీవన్ ఏర్పాటుచేసిన బాక్స్ క్రికెట్,షటిల్ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాదు, మానసిక ధైర్యం, క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ నైపుణ్యాలకు పునాది వేస్తాయి" అని పేర్కొన్నారు. మైదానంలో చెమటోడ్చే యువతే జీవితంలో విజయం సాధిస్తారని క్రీడల వైపు మళ్లిన యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండటమే కాదు, సమాజానికి ఆదర్శంగా నిలుస్తారన్నారు. క్రీడల్లో గెలుపు-ఓటములు సహజమని, కానీ క్రీడాస్ఫూర్తితో పోటీ పడటమే అసలైన విజయం అని యువతకు సూచించారు. మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్,మాజీ జెడ్పీ చైర్మన్ దావ వసంత, యాజమాన్యం అనుమండ్ల జీవన్,మున్సిపల్ వైస్ చైర్మన్ తురగ సౌజన్య,కౌన్సిలర్లు రాకేష్ పాల్గొన్నారు.

## బాధితుల సమస్యలకు

# తక్షణ పరిష్కారానికి చర్యలు

**-ఎస్పీ అశోక్‌కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 6 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నా మని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కు మార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబం ధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీ లించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును -2లో

## మన ఇసుక వాహనం,

# వెబ్‌సైట్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు

**నేరుగా కూపన్లు ఇచ్చే విధానం రద్దు**
**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 06 :** నిర్మాణదారులు ఇసుక కోసం మన ఇసుక వాహనం ద్వారా ఆన్లైన్ లోనే దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సెంటర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన మన ఇసుక వాహనం అప్లికేషన్, ఆన్లైన్ వెబ్ సైట్ లో నిర్మాణదారులు ద్వారా తమకు నచ్చిన ఇసుక రీచ్ నుంచి ఇసుక బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని, దరఖాస్తు చేసుకోవడం చాలా సులభమని పేర్కొన్నారు. నిర్ణీత పత్రాలు జత చేస్తే ఇసుక పొందవచ్చని స్పష్టం చేశారు. జిల్లా కమిటీ ఆమోదించిన ఇసుక రీచ్ ల నుంచే ఇసుక తరలించవచ్చని, ఇసుక తరలింపులో నేరుగా కూపన్లు ఇచ్చే విధానం రద్దు అయిందని వెల్లడించారు. ఆన్లైన్ ద్వారా పొందే విధానం అమలు చేస్తున్నామని, ఇసుక కేటాయింపు, తరలింపు పూర్తి పారదర్శకంగా ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. మధ్యవర్తుల అవసరం లేకుండా ప్రజలు నేరుగా ఆన్‌లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకునే సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో కల్పించిందని, దీనివల్ల అక్రమ రవాణా నివారించబడుతుందని పేర్కొన్నారు. అ లాగే మన ఇసుక వాహనం విషయమై సమాచారం, వివరాలు తెలుసుకునేందుకు టోల్ ఫ్రీ నంబర్ 040- 23120421/ 8333 923732 ఫోన్ నంబర్లు అందుబాటు లో ఉన్నాయని, మెయిల్ ఐడీ helpd esk.tsmiv @cgg.gov.in సేవలు ఉన్నాయని తెలిపారు. ఇసుక బుక్ చేసు కునేటప్పుడు ఇందిరమ్మ ఇంటి నిర్మాణా నికి అధికారి జారీ -2లో

## రఘునాథ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన సురేందర్ రెడ్డి



**చురకలు విలేఖరి చిగురుమామిడి :** హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలం అరకాలపల్లి గ్రామంలో ఇందుర్తి పాల సంఘం మొదటి ఛైర్మెన్,మాజీ విఆర్ఓ గాదె బాల్ రెడ్డి ఇటీవల మరణించగా వారి కుమారుడైన గాదె రఘునాథ రెడ్డి (సీనియర్ జర్నలిస్టు)గారిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పరామర్శించారు.వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అడ్లూరి



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,ఏప్రిల్ 6 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలో ఇటీవల రేబిస్ వ్యాధితో ఎనిమిదేళ్ల బాలుడు మణి తేజ మరణించిన విషయం తెలిసు కొని బాలుడి కుటుంబాన్ని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం పరామర్శించారు.బాలుడి మృతి విషాదకరమని మంత్రి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.మృతుడి కుటుంబ సభ్యుల కు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఇలాంటి ఘటనలు మరోమారు పునరావృతం కాకుండా అవసర మైనజాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.గ్రామప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్ర మంలో ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**-కలెక్టర్ చిత్రా మిశ్రా**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 6 :** ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు), లక్ష్మి కిరణ్ (రెవెన్యూ), ఆర్డీవోలు రమేష్ బాబు, మహేశ్వర్ తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 233 దరఖాస్తులు రాగా.. అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థ నుంచి 82 వచ్చాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

### గ్రామాలకు వచ్చి

# ప్రజాసమస్యలు పరిష్కరిస్తా



**మొదటి పేజీ తరువాయి...** ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి వచ్చి సమ స్యలు గుర్తించి వాటిని పరిష్కరిస్తాన ని మంత్రి హామీ ఇచ్చారు. ఎండపల్లి, వెల్గటూర్ మండలాలకు చెందిన 32 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారు లకు చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. వివిధ ప్రైవేటు ఆసు పత్రిలో వైద్య చికిత్సలు చేయించు కున్న 78 మంది సీఎం సహాయనిది లబ్ధిదారులకు రూ. 25.40 లక్షల విలువైన చెక్కులను మంత్రి అందజే శారు. అధికారులు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించా లని, మరో వెయ్యి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానున్నాయని, ఎండాకా లం దృష్టిలో పెట్టుకొని మంచినీటి కొరత లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, నిధుల కొరతలేదని తెలిపారు.ముగ్గురు దివ్యాంగులకు స్కూటిలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

**మొదటి పేజీ తరువాయి...** తెలిపారు. గొల్లపల్లి మండ లానికి చెందిన 24 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి పథకం చెక్కులను. అందజే శారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుం చి 107 మందికి లబ్ధిదారులకు రూ.28 లక్షల 6వేల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. చిల్వకోడూరు గ్రామానికి చెందిన కాసా లక్ష్మీరాజం కు రూ.3 లక్షల ఎల్వోసిని మంత్రి అందించారు. అనంతరం చిల్వకోడూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### మన ఇసుక వాహనం,

## వెబ్సైట్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు

**మొదటి పేజీ తరువాయి...** చేసిన ధ్రువపత్రం, ఇతర ఇంటి నిర్మాణానికి సంబంధిత పంచాయతీ కార్యదర్శి, అధికారి జారీ చేసిన ఇంటి నిర్మాణ అనుమతి పత్రం, ప్రభుత్వ పనులకు సంబంధిత కార్య నిర్వహణ ఇంజనీర్ జారీ చేసిన అనుమతి పత్రం (అప్లోడ్ చేసే డాక్యుమెంట్స్ 200 కేబీ లోపల ఉండాలని పీడీఎఫ్, జేపీజీ విధానంలో ఉండాలి) తెలిపారు. నిర్మాణదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఇసుక పొందాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పిలుపు నిచ్చారు.

### బాధితుల సమస్యలకు

## తక్షణ పరిష్కారానికి చర్యలు

**మొదటి పేజీ తరువాయి...** చేసిన ధ్రువపత్రం, ఇతర ఇంటి నిర్మాణానికి సంబంధిత పంచాయతీ కార్యదర్శి, అధికారి జారీ చేసిన ఇంటి నిర్మాణ అనుమతి పత్రం, ప్రభుత్వ పనులకు సంబంధిత కార్య నిర్వహణ ఇంజనీర్ జారీ చేసిన అనుమతి పత్రం (అప్లోడ్ చేసే డాక్యుమెంట్స్ 200 కేబీ లోపల ఉండాలని పీడీఎఫ్, జేపీజీ విధానంలో ఉండాలి) తెలిపారు. నిర్మాణదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఇసుక పొందాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పిలుపు నిచ్చారు.

### బిజెపిలో చేరిన

## మండల మాజీ వైస్ ఎంపీపీ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఎప్రిల్ 6.** ఉమ్మడి వెల్గటూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ మామిడిపల్లి విజయ ప్రసాద్ సోమవారం కాంగ్రెస్ పార్టీని వీడి, బిజెపి పార్టీలో చేరి కాషాయ కండువా కప్పుకున్నారు. భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబారిపేటలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మామిడిపల్లి ప్రసాద్ సుమారుగా 100 మంది తన అనుచరులతో కలిసి బిజెపి పార్టీలో చేరారు. భారతీయ జనతా పార్టీ ధర్మపురి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మామిడిపల్లి ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టినప్పటి నుండి పెట్టుబడిదారుల గుత్తాధిపత్యంలో కొనసాగుతుందే తప్ప పార్టీకి అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు లేదని, అందుకే కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు వెల్లడించారు. 46 ఏళ్ల క్రితం కేవలం రెండు పార్లమెంటు సీట్లతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు మూడు దఫాలుగా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారం చేపట్టడం హర్షనీయమని, గ్రామాల అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమని, నరేంద్ర మోడీ పరిపాలనకు ఆకర్షితుడనై బిజెపి పార్టీలో చేరానని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఉమ్మడి వెల్గటూర్ మండలంలో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అధికారం చేపట్టేది బిజెపి పార్టీయేనని మామిడిపల్లి ప్రసాద్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షుడు రావు హన్మంతరావు, నాయకులు తిరుమల ప్రమోద్ గౌడ్, మంచికట్ల రవి, గోపినవేని గంగాచలం యాదవ్, మామిడిపల్లి రమేష్, ముచ్చర్ల రాజు, ఎర్రోజు శ్రీనివాస్, మామిడిపల్లి మధుకర్, మెడపట్ల శిరీష్, మామిడిపల్లి సత్తయ్య, ఆరెల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో.. వైద్య సిబ్బంది ర్యాలీ



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 6 :** ప్రజా ప్రభుత్వం – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల ప్రత్యేక పరిపాలన కార్యక్ర మం లో భాగంగా హుజురాబాద్ ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలో డిప్యూటీ డిఎంహె చ్వో డాక్టర్ గొట్టె శ్రవణ్ కుమార్ ఆధ్వ ర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవం తమైన సమాజ నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరు కల్తీ లేని ఆహారాన్ని తీసుకోవా లని కోరారు. ప్రత్యేక పరిపాలన కార్యక్ర మం కింద ఆహార భద్రత గురించి అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చెల్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, మామిల్ల వాడ పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ జరీనా సదానందం, కమ్యూనిటీ హెల్త్ ఆ ఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 6 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతోపాటు జిల్లా లోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి123 ఫిర్యాదులు,వినతులు వచ్చాయని, వాటిని సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల,మెట్ పల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి, నరసింహారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదలకు సొంతింటి కల సాకారం

**-ఇబ్రహీంపట్నం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (06) :** ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదలకు సొంతింటి కల సాకారం అవుతుదనీ జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు.ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు జిల్లపెల్లి ముత్తయ్య-రాధ గృహప్రవేశ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదలకు సొంతింటి కల సాకారం అవుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవితం అందించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో జన సమితి మండల అధ్యక్షుడు కంతి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్లూరి సాగర్ , మైనార్టీ మండల అధ్యక్షుడు ఎమ్.డి. రంజాన్ , పులి క్రాంతికుమార్ , జిల్లపెల్లి దిలిప్ కుమార్ , జిల్లపెల్లి సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# సివిల్ సప్లై రెవెన్యూశాఖ దాడులు

**-48 గ్యాస్ సిలిండర్లు పట్టివేత**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఏప్రిల్,06 :** కోరుట్ల పట్టణంలో అక్రమంగా గ్యాస్ సిలిండర్ల నిల్వ వినియోగంపై సివిల్ సప్లై శాఖ రెవెన్యూ అధికారుల సంయుక్తంగా సోమవారం ఉదయం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం 48 ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు పట్టుబడ్డాయి.ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఎల్‌పీజీ అక్రమ వినియోగంపై చేపడుతున్న ప్రత్యేక చర్యలలో భాగంగా కోరుట్లలో కొన్ని హోటళ్లు వ్యాపార స్థలాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.గృహ వినియోగానికి కేటాయించిన గ్యాస్‌సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో మొత్తం 48 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై డీటీ ఉమాపతి మాట్లాడుతూ గృహ వినియోగ గ్యాస్‌ను వాణిజ్య అవసరాలకు ఉపయోగించడం చట్టవిరుద్ధమని తెలిపారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి దాడులు కొనసాగుతాయని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా కూడా గ్యాస్ సిలిండర్ల అక్రమ వినియోగంపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయి.

# గోమాత సేవలో నిత్యసాయి ట్రస్ట్ వ్యవస్థాపకులు డా.రఘు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఏప్రిల్ 6 :** నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు మెట్పల్లి పట్టణంలోని చెన్నకేశవనాథ స్వామి ఆలయం వద్ద ఉన్న గోమాతలకు పండ్లను తినిపిస్తూ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గోమాతలను ప్రేమతో సంరక్షించడం ప్రతిఒక్కరి బాధ్యత అనిఆయన తెలిపారు.గోవులు భారతీయ సంస్కృతి లో ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయని, గోమాతను పూజించడం ద్వారా ఆధ్యాత్మిక శాంతి కలుగుతుందని డాక్టర్ రఘు అన్నారు.గోవులను కాపాడటం, వాటికి ఆహారం అందించడం వంటి సేవలు సమాజానికి మేలుకలిగించే పుణ్యకార్యాలు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు పాల్గొని గోసేవలో భాగస్వాములయ్యారు.డాక్టర్ రఘు సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ,ఇలాంటి కార్యక్రమాలుమరింతవిస్తరించాలని కోరుతున్నారు.

# సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టలే పోస్టులు పెడితే కేసులే

**-ఇబ్రహింపట్నం ఎస్ఐ నవీన్ కుమార్**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (06) :** సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టలే పోస్టులు పెడితే కేసులు నమోదు చేస్తామని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల ఎస్ఐ నవిన్ కుమార్ అన్నారు.సోమవారం మండల కేంద్ర లో విలేకరులతో మాట్లాడుతు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల యొక్క వాట్సాప్ గ్రూప్‌లలో వ్యక్తిగత వాట్సాప్ స్టేటస్‌లలో,సోషల్ మీడియాలో గాని కులాల మధ్య మతాల మధ్య,రాజకీయ పార్టీల మధ్య గానీ రెచ్చగొట్టే విధంగా, కించపరిచే విధంగా గానీ,ఎవరైనా పోస్టులు పెట్టినట్లయితే అట్టి పోస్ట్ పెట్టిన వ్యక్తి పైన,వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లపైన కేసు నమోదు చేసి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుతుందని పోస్ట్ చేసే ముందు పరిశీలించాలని సూచించారు.

# అంధత్వ నివారణ అవగాహన సదస్సు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (06) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెట్ పల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కౌమార దశకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు ఎదుర్కొనే వివిధ శారీరక,మానసిక సమస్యలు,అంధత్వ నివారణ అవగాహన సదస్సును నిర్వహించారు.ఇబ్రహింపట్నం మండల విద్యాధికారి బండారి మధు మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్ధులకు కౌమార్య దశలో ఎదురయ్యే పలు రకాల ఒత్తిడి నుండి బయటకు వచ్చే పలు సూచనలను తెలియజేశారు.పలు వ్యక్తిత్వ వికాస పుస్తకాలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ బండి రాజేష్,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు,సభ్యులు తుల రాజేందర్ కుమార్,లయన్స్ క్లబ్ సభ్యుడు ఆల్రౌండర్ గంగాధర్,సైన్స్ టీచర్లు అంబటి శంకర్, కేసుల సునీత విధ్యర్దులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (06) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బాయి లింగ రెడ్డి బస్టాండ్ ప్రాంగణంలో పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బాయిలింగారెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు అనేక సంస్కరణలను రూపుదిత్తి దేశ అభివృద్ధి కోసం బిజెపి పనిచేస్తు దన్నారు. ఎలా ఉన్న రోజుల్లో తెలంగాణ రాష్టంలో బిజెపి అధికారంలోకి రావడం కోసం ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. అనతరం పార్టీ ఆవిర్భావం సందర్భంగా మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో నాయకులు తిగల శ్రీదర్ రెడ్డి ,సుంచు రణదీర్ ,పంతంగి వెంకటేష్,పుస్తెం మహేంధర్, లవంగ శేఖర్,లవంగ నరేంధర్,పుస్తెం రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ ఫలాలు పేదలకు అందించడమే సర్కార్ లక్ష్యం

**-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**చురకలు విలేకరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 06 :** సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మానకొండూకర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ఆయన 181 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పేదలను అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, ఆ పథకాల ఫలాలు ప్రజలకు అందినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో బిల్లులు చెల్లించి వైద్యం పొందిన వారికి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ కింద అందించే సాయం వారికి ఆసరాగా నిలుస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మానకొండూర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 24 విడుతల్లో సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయాలు అందించిందని, 24వ విడుతలో మానకొండూర్ మండలంలో 181మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద 46,76,500రూపాయలు మంజూరు కాగా,వాటిని చెక్కుల రూపంలో అందిస్తున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, మడుపు ప్రేమ్ కుమార్,తాళ్లపల్లి నరేష్, కోండ్ర సురేష్, ఇర్ఫాన్,సత్తిరెడ్డి,తిరుమల్ రెడ్డి, సాయిరి దేవయ్య,ఆర్ తిరుపతి,బోళ్ల మురళీ, మాడ తిరుపతిరెడ్డి,గొల్లెన కొమురయ్య, కనకం కుమార్,బాకారపు రమేశ్, దూలం దేవేంద్ర,వాల సుజిత్‌రావు, ముక్కెర సతీష్ రావు,రామకృష్ణ, నాగిశెట్టి రాజయ్య, రాములు,బుర్ర శ్రీధర్ గౌడ్,కిషన్,ఎడ్ల శ్రీధర్, ఎన్.బాపురావు,గుజ్జ ప్రభాకర్, వేగోళపు శ్రీనివాస్ గౌడ్, కొమురయ్య, టేకుమల్ల అంజయ్య, మాతంగి సహదేవ్, కనవేణి శ్రీనివాస్, రేండ్ల రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

**లలితాపూర్ లో...**

మానకొండూర్ మండలం లలితాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమాలకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. గ్రామానికి చెందిన దాడి మమత-లక్ష్మణ్, వేల్పుల అయిలమ్మ, కాల్వ రమ్య-సతీష్ లకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, వారు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకొని సోమవారం గృహప్రవేశాలు జరుపుకోగా, ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎంపీడీవో వీవీ వరలక్ష్మి, తహశీల్దార్ విజయ్‌కుమార్, మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, సర్పంచ్ పి.శారద,ఉప సర్పంచ్ మర్రి కుమారస్వామి, కేడీసీసీ డైరెక్టర్ మర్రి కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వీ.సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు బంజేరుపల్లిలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులకు భూమిపూజ,వన్నారంలో వీవో భవన నిర్మాణ పనులకు శిలాఫలకం వేశారు.

# మద్యం మత్తులో కానిస్టేబుల్ రచ్చ

**-మహిళను ఢీకొట్టి దురుసు ప్రవర్తన**




**చురకలుప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 6 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో పోలీస్ అనే బాధ్యత మరిచిన ఓ కానిస్టేబుల్ హంగామా సృష్టించాడు. మద్యం మత్తులో వాహనం నడిపి మహిళను ఢీకొట్టడమే కాకుండా, తాను కానిస్టేబుల్ అంటూ అహంకారంగా ప్రవర్తించడం స్థానికులను ఆగ్రహానికి గురిచేసింది. జగిత్యాల పట్టణంలోని శ్రీరామ థియేటర్ చౌరస్తా వద్ద స్కూటీపై వెళ్తున్న ఓ మహిళను, మద్యం మత్తులో అతివేగంగా వస్తూ తన ద్విచక్ర వాహనంతో ఢీకొట్టాడు కానిస్టేబుల్ వెంకటేష్. ప్రమాదం జరిగిన వెంటనే బాధ్యతగా స్పందించాల్సింది పోయి, నేను కానిస్టేబుల్.. ఏం చేసుకుంటావో చేసుకో అంటూ దురుసుగా మాట్లాడాడు. ఈ ఘటనను చూసిన స్థానికులు తీవ్ర ఆగ్రహానికి గురై, కానిస్టేబుల్ను అక్కడికక్కడే నిలదీశారు. పోలీసు అయితే నీకేమైనా ప్రత్యేక చట్టం ఉందా?, నీ బైక్ నెంబర్ ప్లేట్ ఎక్కడ? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. దీంతో అక్కడ పరిస్థితి కాస్త ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన మహిళను ఆసుపత్రికి తరలించారు. మద్యం సేవించి ఉన్న కానిస్టేబుల్ వెంకటేష్ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఆయన హెడ్క్వార్టర్స్ లో పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. పోలీసు అంటే ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన వారు ఇలాంటి ఘటనలకు కారణం కావడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### కోతులకోసం ఓ రైతు పెట్టిన కరెంట్ షాక్

# మరో రైతు ప్రాణంమీది కొచ్చింది

**-కరెంట్ షాక్ నుండి తృటిలో తప్పించుకొని ప్రాణాలతో భయటపడి చికిత్స పొందుతున్న రైతు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 06 :** కోతులబారీ నుండి పంటచేను కాపాడుకోవడానికి రైతు అనుకున్నది ఒకటైతే మరోకటి అయ్యింది కరెంట్ షాక్ పెడితే పక్కచేనుకు చెందిన మరో రైతు ప్రాణాలతో తృటిలో తప్పించుకొని అసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన బండలింగంపల్లిలో చోటు చేసుకుంది.బండలింగంపల్లి గ్రామ శివారులోని గుండం శ్రీనివాస్‌రెడ్డికి చెందిన వరి పంటను కోతుల భారీ నుండి కాపాడుకోవడం కోసం చేను చుట్టూ శుక్రవారం ఆయన కరెంట్ షాక్ పెట్టి హ్యాపీగా ఊరెళ్ళాడు.పక్క చేనుకు చెందిన అదే గ్రామానికి చెందిన మరో రైతు జంగ భాస్కర్ రెడ్డి తన పాడి గేదెలకు గడ్డి కోసుకుందామని వెళ్ళగా కరెంట్ షాక్ తగలడంతో తృటిలో ప్రాణాలతో తప్పించుకున్నాడు. అప్పటికే ఆయన కాళ్లు చేతులు ఖాళీ ప్రమాదానికి గురి అయ్యాడు వెంటనే చుట్టుపక్కల రైతులు అతన్ని సిరిసిల్లలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం జంగ భాస్కర్ రెడ్డి చికిత్స పొందుతున్నాడు.ఒక వైపు పోలీసులు మరోవైపు విద్యుత్ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నా అడవి జంతువుల భారీ నుండి కోతుల భారీ నుండి పంటలను కాపాడుకోవడం కోసం అంటూ రైతులు మానేరు వాగులో వాగు పోడువునా మల్లారెడ్డి పేట మొదలు సిరిసిల్ల బిడ్జీ వరకు అక్కడక్కడ కరెంటు షాక్‌లు పెట్టుతుండడంతో కరెంట్ షాక్‌లకు అమాయకులు చాలా మంది మరణిస్తూనే ఉన్నారు.పోలీసులు విద్యుత్ అధికారులు సీరియస్‌గా కఠిన చర్యలు తీసుకుంటే కరెంట్ షాక్ మరణాలు తగ్గే అవకాశాలు లేకపోలేదు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,ఏప్రిల్ 6 :** భారతదేశం అన్ని రంగాల లో అభివృద్ధి పథంలో దూసుకుపోయి విశ్వ గురువు పాత్రగా పోషిస్తుందని సేవ, సమర్పణ,అంకితభావంతో భారతీయ జనతా పార్టీ ముందుకు వెళ్తుందని భాజపా మండల అధ్యక్షులు కొమ్ముల రాజపాల్ రెడ్డి అన్నారు.ఈ మేరకు సోమవారం మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాను ఎగరావేశారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు కొమ్ముల రాజుపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా 14కోట్లమంది సభ్యులతో బిజెపి ఆవిర్భవించిందని మూడు పర్యాయాలు కేంద్రంలో అధికారాన్ని చేపట్టి సబ్కా సాత్- సబ్ కా వికాస్ సబ్కా విశ్వాస్ -సబ్కా ప్రయాస్ అనే పిలుపుతో ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు భోగగంగాధర్, కోట్టాల శ్రీనివాస్,లక్మ చిన్నయ్య, నేరెళ్ల జలపతి, గడ్డ మహేష్, గోపిడి రాజుపాల్,లక్మ చిన్నచిన్నయ్య పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ వేడుకలు



**చురకలు విలేకరి,గొల్లపల్లి,ఏప్రిల్ 6 :** గొల్లపల్లి మండల కేంద్రంలో, రాఘవపట్నం గ్రామంలో సోమవారం బిజెపి ఆవిర్భావ వేడుకలను అసెంబ్లీ మాజీ కన్వీనర్ కస్తూరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంపినీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అనుమండ్ల రాఘవరెడ్డి,ఊట్కూరి సత్యనారాయణ రెడ్డి, అనసూరి చరణ్,కొక్కు లక్ష్మణ్, భీమ మహేష్,సంకటి గంగరాజు,కొంద్ర మల్లారెడ్డి,దాసరి మల్లయ్య,కొత్తూరీ అంజయ్య,గడ్డి పోశయ్య, తాడూరి బ్రహ్మం, జంగిలి ఎల్లయ్య,రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గాసాగర్ పిహెచ్సిలో వ్యాక్సినేషన్ ప్రారంభం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,ఏప్రిల్ 6 :** మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం హెచ్పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.నరేంద్ర,మండల వైద్యాధికారి డా.టి.శివాని, ఉప సర్పంచ్ లక్మ చిన్నయ్యలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ను నివారించడానికి హెచ్పీవీ వ్యాక్సిన్ చాలా ప్రభావవంతమైనదని తెలిపారు. ఈ వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. గ్రామప్రజలు తమ కుమార్తెలకు ఈ వ్యాక్సిన్ వేయించేందుకు ముందుకు రావాలని కోరారు.జగ్గాసాగర్ పీహెచ్సీ పరిధిలోని అర్హత కలిగిన బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ అందించేందుకు ఆరోగ్యశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.గ్రామవార్డు సభ్యులు,ఆరోగ్యసిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పేదప్రజల కోసం పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**-ఏఎంసీ చైర్మన్ షేక్ సబేర బేగం**
**-పొద్దుగాల లేవగానే సిఎం రేవంత్ రెడ్డిని యాజేసుకుంటే అన్నం పుడుతది**
**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 06 :** పేదప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఏఎంసీ చైర్మన్ షేక్ సబేర బేగం అన్నారు.ఎల్లారెడ్డిపేట మండలం బాకూర్‌పల్లితండా గ్రామపంచాయితీకి మంజూరైన 15 లక్షల రూపాయలతో చేపట్టనున్న మురికి కాలువ నిర్మాణానికి ఏఎంసీ చైర్మన్ షేక్ సబేరాబేగం స్థానిక సర్పంచ్ అజ్మీరా రాజునాయక్, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షులు దొమ్మాటి నరసయ్యలు కలిసి సోమవారం టెంకాయలు కొట్టి భూమి పూజ చేశారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులైన గుగులోత్ పద్మ భాస్కర్ నాయక్ మాలోత్ లక్ష్మి పుల్యా నాయక్‌లు నిర్మాణంపూర్తి చేసి గృహ ప్రవేశానికి సిద్దం చేసిన ఇందిరమ్మ ఇళ్లను వారు సోమవారం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భం గా మండల సర్పంచుల ఫోరం అధ్య క్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ప్రజలు మళ్లీ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారన్నారు.ఎల్లారెడ్డిపేట మండలానికి మంజూరైన 642ఇందిరమ్మ ఇళ్లలో 500పై చిలుకు ఇండ్లు నిర్మాణం జరుగుతున్నాయన్నారు, 63 ఇల్లు క్యాన్సల్ అయినట్లు ఆయన పేర్కొన్నారు అట్టి ఇందిరమ్మ ఇళ్ళు మళ్ళీ మంజూర య్యాయని వాటిని ఇల్లులేని నిరు పేదల కు మంజూరు ఇవ్వడం జరుగుతుందన్నారు.బాకూరుపల్లి సర్పంచ్ రాజు నాయక్ తమతో కలిసి వస్తే మరింత గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చునన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి గా అమలు చేస్తున్నారని ఆరుగ్యారెంటీ లను కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు 500రూపాయలకే గ్యాస్‌సిలిండర్ పథకాలతో పాటు మహిళలను కోటీశ్వరుల చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెట్రోల్ బంకులు,సూపర్ మార్కెట్లు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు విత్తన విక్రయ కేంద్రాలు రైస్ మిల్లులు అనేక పరిశ్రమలను ఇవ్వడం జరుగుతుందన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వం పది ఏళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చిన వెంటనే రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు ఇస్తూనన్నారని ఉన్నత వర్గాలతో సమానంగా పేదవాడు కూడా అన్నం తినాలనే సదుద్దేశంతో ఈ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి ఒక్కొకరికి ఆరు కిలోల చొప్పున ఇస్తున్నారని ఆయన గుర్తు చేశారు.అందుకే పొద్దుగాల లేవగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖం చూడాలని చూస్తే అన్నం పుడుతుందన్నారు,ప్రతి ఒక్కరు తిన్న రేవును తలవాలని పెద్దలు అందుకే అన్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చాలామంది యువకులు వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆయన చెప్పుకొచ్చారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు మాలోత్ పుల్యా లక్ష్మి గుగులోత్ భాస్కర్ పద్మ లు మాట్లాడుతూ తాటి కమ్మల గుడిసెలో ఉన్న తమకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం వల్లే తాము ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోగలిగినామని సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పంపిన నూతన వస్త్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యయ్య ఉపసర్పంచ్ మాలోత్ మోహన్ నాయక్,పంచాయతీ కార్యదర్శి భరత్,ఇందిరమ్మ ఇళ్ల ఏఈ చైతన్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామ్ రెడ్డి రాజన్నపేట సర్పంచ్ బాపురెడ్డి, తిమ్మాపురం గుండారం ఉపసర్పంచ్‌లు జజ్జరి దేవేందర్ ముదిరాజ్,ఏఎంసి డైరెక్టర్లు బాలయ్య మండే శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి వంగ గిరిధర్ రెడ్డి బండారి బాల్రెడ్డి నంది కిషన్ దండు శ్రీనివాస్ ముదిరాజ్,వంగ శ్రీకాంత్ రెడ్డి, వరద బాబు,వార్డు మెంబర్లు రమావత్ రమేష్ జమున గంగవ్వ మంగ గ్రామస్తులు శంకర్ కిషన్ భాస్కర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం

**-గ్రామ అభివృద్ధికి మరో ఐదు లక్షలు బోరు మోటర్ మంజూరు**
**-అగ్రహారం గ్రామాన్ని ఐదు సంవత్సరాలలో ఆగ్ర బాగానా నిలుపుతాం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 06 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమాన్ని చేపడుతుందని ఏఎంసీ చైర్మన్ షేక్ సబేరా బేగం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటినరసయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం అగ్రహారం గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులను ఏఎం సీ చైర్మన్ షేక్ సబేర బేగం సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య గ్రామ సర్పంచ్ మామిళ్ళ కిషన్ టెంకాయలు కొట్టి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి మరో ఐదు లక్షలు బోరు మోటార్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు,అగ్రహారం గ్రామాన్ని ఐదు సంవత్సరాల్లో సర్పంచ్ కిషన్ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధిలో ఆగ్రా బాగానా నిలబెడతామన్నారు. అగ్రహారం గ్రామాన్ని సందర్శించడానికి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్ కిషన్ 24 గంటల విద్యుత్తు సరఫరా గురించి అడిగినారని ఎన్పీడీసీఎల్ అధికారులతో మాట్లాడి చేయిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి డైరెక్టర్లు గుల్లపల్లి లక్ష్మారెడ్డి పొన్నాల తిరుపతిరెడ్డి మండే శ్రీనివాస్ యాదవ్,సర్పంచ్ బాపురెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి వంగ గిరిధర్ రెడ్డి బండారి బాల్రెడ్డి నంది కిషన్ మూర్తి వెంకటేష్ వంగ శ్రీకాంత్ రెడ్డి కోనేటి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘాటెక్కిన మిర్చి....కిలో 300...



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 6 :** నిత్యవసరవస్తువుల్లో ఒకటైన ఎండుమిర్చి బాగా ఘాటెక్కింది.ఎండు మిర్చికొనాలంటే సుమారు300 రూపా యల వరకు పెరిగిపోవడంతో విని యోగదారులు లబోదిబోఅంటున్నారు .గత సంవత్సరం ఉండగా ప్రస్తు తం 300రూపాయలకు పెరిగిపోయింది. అలాగే వివిధ ప్రాంతాల నుండి ట్రాలీ ల్లో తీసుకువచ్చి నాసిరకం మిర్చికి ఎర్ర రంగు పూసి అమ్మడం జరుగుతుంది. ఈ మిరపపొడి కొన్ని రోజుల తర్వాత తెల్లగా మారుతుంది.గత సంవత్సరం చాలామంది కొనుగోలు చేసిన మిర్చిపొడి తెల్లగామారడం జరిగింది. నిత్యవసరం మిరపపొడి కాబట్టి ఏధర అయినా పెట్టికొనాల్సి వస్తుందని వినియోగదారులు అంటున్నారు.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**-బిజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నరేష్‌గౌడ్**



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 06 :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వీణవంక మండలం కేంద్రంలో బీజేపీ పార్టీ మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ పార్టీ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన పార్టీ స్థాపకులకు, మహానేతలకు ఘన నివాళులు అర్పిస్తూ, పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీజేపీ మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న స్థాపించబడినప్పటి నుండి సాధారణ కార్యకర్తల శక్తితో ఎదుగుతూ, దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించింది. ప్రారంభ దశలో కేవలం 2 ఎంపీ స్థానాలతో మాత్రమే ప్రస్థానం ప్రారంభించిన పార్టీ, క్రమంగా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటూ తన బలం పెంచుకుంది.ఆ తర్వాతి దశల్లో అటల్ బిహారీ వాజపేయి నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా బీజేపీ తన సత్తాను చాటింది."సబ్కా సాథ్ -- సబ్కా వికాస్ -- సబ్కా విశ్వాస్" అనే సిద్ధాంతంతో అన్ని వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని బీజేపీ ముందుకు సాగుతోంది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముదిగంటి సాగర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,రామిడి ఆదిరెడ్డి,ముత్యాల రవీందర్, పెద్ది మల్లారెడ్డి, దసారి భాస్కర్, ఉడుత కుమార్, అప్పని కొమురయ్య,సర్పంచ్ దాట్ల వీరాస్వామి,పర్లపల్లి స్వామి,బూత్ అధ్యక్షులు మోటం శ్రీనివాస్,అశోక్, అమృత ప్రభాకర్,బాలగోని సంపత్,పత్తి శ్రీనివాస్ రెడ్డి,రాజు, దామోదర్,హరీష్ పాల్గొన్నారు.

# కొత్త సబ్‌స్టేషన్ స్థలాలను పరిశీలించిన ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ప్రాజెక్ట్స్ వి.మోహన్ రావు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 06 :** విద్యుత్ సరఫరాను మరింత మెరుగు పరచడంలో భాగంగా ప్రతిపాదిత నూతన సబ్‌స్టేషన్ స్థలాలను రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల మండలంలోని సుభాష్‌నగర్,వేములవాడ,చందుర్తి మండలంలోని లింగం పేట,ఎనుగల్లులో కొత్త సబ్‌స్టేషన్ స్థల పరిశీలనను సోమవారం ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) శ్రీ వి.మోహన్‌రావు పరిశీలించారు. సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్స్) బి.భిక్షపతి,డివిజనల్ ఇంజనీర్ సిరిసిల్ల అంజయ్యతో కలిసి స్థలాలను సందర్శించి,సబ్‌స్టేషన్ ఏర్పాటుకు అనుకూలత,భూసౌకర్యాలు,సాంకేతిక అంశాలపై సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) శ్రీ వి. మోహన్ రావు మాట్లాడుతూ సిరిసిల్ల ప్రాంతంలో పెరుగుతున్న విద్యుత్‌లోడ్‌ను దృష్టిలో ఉంచుకుని, వినియోగ దారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు కొత్త సబ్‌స్టేషన్‌లు ఎంతోగానో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. సబ్‌స్టేషన్ ఏర్పాటుతోలో వోల్టేజ్ సమస్యలు తగ్గి,సరఫరా వ్యవస్థ మరింత బలపడుతుందని పేర్కొన్నారు.

# హిందూ సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 06 :** ఈనెల 14వతేదీన నిర్వ హించబడనున్న గొల్లపల్లి ఉప మండల హిందూసమ్మేళనం కరపత్రాన్ని ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాచర్ల రఘురామశర్మ కమిటీసభ్యులు గొల్లపల్లి గీతా మందిరంలో విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు కోరారు.

# డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా..నేడు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దీక్ష

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

హుజూరాబాద్ మండలం సిరిసపల్లి గ్రామ సమీపంలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డ్, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ నిర్మాణాన్ని నిరసిస్తూ స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం స్థానిక పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద జేఏసీ దీక్ష శిబిరంలో రెండు రోజుల రిలే దీక్ష చేయనున్నారు.ఏడో తేదీ ఉదయం 9 గంటల నుండి 8వతేదీ సాయంత్రం 5 గంటలవరకు ఆయన దీక్షలో పాల్గొనను న్నారు.డంపింగ్ యార్డ్ ను నిరసిస్తూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్వయంగా రంగం లోకి దిగి 48 గంటల రిలే నిరాహార దీక్ష చేస్తుండడం గమనార్హం. డంపింగ్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఐక్య కార్యాచరణ సమితి చేస్తున్న ఉద్యమానికి అన్ని రాజకీయ పక్షాలు ప్రజాసంఘాలు మద్దతు ఇస్తున్నాయి.గత రెండు వారాలుగా ప్రతిరోజు దీక్షలు



జరుగుతున్నాయి.మూడు రోజుల క్రితమే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దీక్ష ఎంశిబిరాన్ని సందర్శించి తనసంపూర్ణసంఘీ భావాన్ని ప్రకటించారు.ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించు కోవాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ తో రైతులు ప్రజలు ఇబ్బందులు పడతారని కాలుష్యం పెరుగుతుందని భూముల ధరలు తగ్గుతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయాలకు అతీతం గా డంపింగ్ యార్డ్‌పై అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.స్వయంగా ఎమ్మెల్యే రంగంలోకి దిగి దీక్ష చేయడం సంచలనం రేపుతోంది.నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు అన్ని పార్టీల నేతలు రాజకీయాలకు అతీతంగా తన దీక్షకు తరలిరావాలని కౌశిక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.గతంలోనే ఆయన ఈ అంశాన్ని అసెంబ్లీలోను ప్రస్తావించారు.ఎమ్మెల్యే దీక్షపై ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందోవేచి చూడాలి.

**రాజకీయ వేడిని రాజేస్తున్న డంపింగ్ యార్డ్**

డంపింగ్ యార్డ్ పై అన్ని రాజకీయ పక్షాలు ఉద్యమిస్తున్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు ఆయన స్వయంగా దీక్షకూడా చేయను న్నారు.డంపింగ్‌యార్డ్‌కు వ్యతిరేకంగా గ్రామాల్లోనూ సభలు నిర్వహిస్తున్నారు. ప్రజలను చైతన్యం చేస్తున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సిరిసపల్లి గ్రామ సమీపంలోని డంపింగ్ ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించిదీనికి రాష్ట్రప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కూడా జేఏసీ శిబిరాన్ని సందర్శించి తన సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ ఉద్యమానికి ప్రజలు కోరితే తాను నాయకత్వం వహిస్తానని స్పష్టం చేశారు. అధికార పార్టీ నేత వొడితల దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.డంపింగ్ యార్డ్ నిర్మాణం వద్దంటూ ఆయన ప్రభుత్వ సలహాదారు రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. సీఎం దృష్టికి సమస్య తీసుకువెళ్లాలని ఆయనను కోరారు. ప్రతిరోజు ఆందోళనలతో హుజురాబాద్ అట్టుడుకుతోంది.కౌశిక్ రెడ్డి పిలుపుమేరకు శనివారం బంద్ కూడా విజయవంతం అయింది. అన్ని రాజకీయ పార్టీలకు డంపింగ్ యార్డ్ అంశం ఎజెండాగా మారింది.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?

**-డంపింగ్ యార్డ్‌ని రద్దు చేయండి**

**-బిఆర్ఎస్ రాష్ట్ర మహిళా నేత పూసల ప్రభావతి రెడ్డి**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 6 :** హుజురాబాద్ మండలం సిరిసపల్లిలో డంపింగ్ యార్డ్ నిర్మాణం పేరిట ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్రమహిళా నేతపూసల ప్రభావతి




రెడ్డి మండిపడ్డారు. సోమవారం ఆమె స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద జరిగిన జేఏసీ దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ..డంపింగ్ యార్డ్ భయంకరమైన కాలుష్యాన్ని వెదజల్లే ప్రమాదం ఉందని,దీని ద్వారా చిన్న పిల్లలు వృద్ధులు మహిళలు అనారోగ్యం పాలవుతారని, కొత్త కొత్త రోగాలు వస్తాయని,పర్యావరణం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. హుజురాబాద్ అంటేనే ప్రజలు భయపడే పరిస్థితి వస్తుందని, ఇక్కడి ప్రజలు ఇండ్లు ఖాళీ చేసి వలసలు వెళ్లే ప్రమాదం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.జనావాసాల మధ్య డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు.ప్రజలు ఐక్యంగా ఉద్యమిస్తున్నారని ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం గౌరవించాలని లేకుంటే.. ఎంతవరకైనా ఉద్యమం కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు.

# జూబ్లీనగర్ కవల ఆడపిల్లల హత్య కేసు ఛేదన

**-కన్నతండ్రితో సహా నలుగురు నిందితుల అరెస్ట్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ :** సొంత బిడ్డలనే కాలయముడిలా మారి బావిలో ముంచి చంపిన దారుణ ఘటనలో కన్నతండ్రితో పాటు అతనికి సహకరించిన కుటుంబ సభ్యులను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆస్తిపై మక్కువతో, ఆడపిల్లలనే వివక్షతో ఈ దారుణానికి ఒడిగట్టినట్లు విచారణలో వెల్లడైంది.

**ఘటన నేపథ్యం :**

కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్ నివాసి కచ్చు శ్రీశైలం (28), ప్రతిమ మెడికల్ కాలేజీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. 2020లో మౌనికతో ఇతనికి వివాహం కాగా, 2022లో వీరికి కవల ఆడపిల్లలు (గీతంశి,గీతన్విక) జన్మించారు. అయితే మొదటి నుండి మగపిల్లవాడు కావాలని కోరుకున్న శ్రీశైలంకు,ఆడపిల్లలు పుట్టడం ఇష్టం లేదు.సుమారు 2 కోట్ల విలువైన ఆస్తి ఆడపిల్లల పెళ్ళిళ్లకే సరిపోతుందని భావించిన శ్రీశైలం, తన తల్లిదండ్రులు అశోక్, లావణ్య మరియు తమ్ముడు రాకేష్‌తో కలిసి పిల్లలను అడ్డు తొలగించుకోవాలని పథకం వేశాడు.

**పథకం ప్రకారం హత్య:**

ఏప్రిల్ 3న, పథకం ప్రకారం నిందితుడు శ్రీశైలం తన భార్యను ఇంట్లోనే ఉండమని చెప్పి, బలవంతం గా ఇద్దరు కుమార్తెలను మోటార్ సైకిల్‌పై పొలం వద్దకు తీసుకెళ్లాడు. చుట్టుపక్కల ఎవరూ లేని సమయం చూసి,నలుగురు నిందితులు ముందుగా అనుకున్న ఒప్పందం ప్రకారం, శ్రీశైలం ఇద్దరు చిన్నారులను వ్యవసాయ బావిలోకి తోసివేశాడు.నీటిలో మునిగి పోతున్న గీతంశి ప్రాణాల కోసం కొట్టుమిట్టాడుతుండగా,తనే బావిలోకి దిగి ఆమెను నీటిలో ముంచి ఊపిరా డకుండా చేసి చంపేశాడు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు,పిల్లలను కాపాడబోతున్న ట్లుగా నటిస్తూ కేకలు వేశాడు.

**విచారణ మరియు అరెస్ట్:**




నిందితుడి ప్రవర్తనపై అనుమానం వచ్చిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు.రూరల్ సి.ఐ. నిరంజన్ రెడ్డి నేతృత్వంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితులు గోపాల్‌పూర్‌లో తలదాచుకున్నట్లు గుర్తించారు. ఆదివారం (ఏప్రిల్ 5) మధ్యాహ్నం నిందితులను అదుపులోకి తీసుకోగా,వారునేరాన్ని అంగీకరించారు.

**అరెస్టైన వారు:**

కచ్చు శ్రీశైలం (తండ్రి),కచ్చు అశోక్ (తాత),కచ్చు లావణ్య (నానమ్మ) ,కచ్చు రాకేష్ (బాబాయ్),

**స్వాధీనం చేసుకున్నవి:**

హత్యకు ఉపయోగించిన గ్లామర్ మోటార్ సైకిల్ మరియు ఒక వివో మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**పోలీసుల స్పందన:**

ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన రూరల్ ఏసీపీ విజయ కుమార్, సి.ఐ. నిరంజన్ రెడ్డి మరియు సిబ్బందిని కరీంనగర్ సి.పి. గౌష్ ఆలం అభినందించారు. గ్రామంలో ఉద్రిక్తతలు తలెత్తకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించడం జరిగింది.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు పరిశీలన



**చురకలు ప్రతినిధి, కమాన్‌పూర్ ఏప్రిల్ 6 :** కమాన్‌పూర్ మండలం రొంపి కుంట గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు ఏర్పాటు చూస్తున్నారు.గత గణతంత్ర దినోత్సవం రోజున అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు.ఇటీవల ప్రముఖ కాంట్రాక్టర్ గుమ్మడి అంజయ్య అంబేద్కర్ విగ్రహం కొనుగోలు చేసి అంబేద్కర్ నాయకులకు అప్పగించారు.దీంతో సోమవారం నాడు అంబేద్కర్ విగ్రహాన్ని తీసుకువచ్చి గద్దె పై పెట్టడం జరిగింది. త్వరలోనే అంబేద్కర్ విగ్రహప్రతిష్టాపన చేసి ముసుకును తొలగించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్, కోల నరేందర్ కుందారపు బాబు అంబేద్కర్ సంఘ నాయకులు చైర్మన్ కొలిపాక ముండయ్య,పులిపాక శంకర్ పులిపాక మల్లయ్య గొట్టె నరసయ్య పాల్గొన్నారు.

## చందనాపూర్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 6 :** రామగిరి మండలంచందనాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం విద్యార్థులకు నిర్వహించడం జరిగింది.ఇందులో విద్యార్థులు వివిధ రకాల వంటకాలను వారి ఇంటి వద్ద ప్రిపేర్ చేయించి తీసుకురావడం జరిగింది.విద్యార్థులకు ఆహార నియమాలు ఆహారం యొక్క ఆవశ్యకత,బాధ్యతలు వాళ్ల తల్లిదండ్రులు ఇంట్లో వంట చేసే విధానం అవన్నీ కూడా పరిశీలించి ఒకసమైక్యభావాన్ని పాఠశాలలో పెంపొందించే కార్యక్రమం ఈరోజు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు లక్ష్మి ఉపాధ్యాయులు మమత ఇన్స్ట్రక్టర్ ఆశ్రిత, స్రవంతి పాల్గొన్నారు.

## నారాయణపూర్‌లో ప్రారంభమైన ఉచిత యోగా శిక్షణ తరగతులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 06 :** ఉచిత యోగా శిక్షణ తరగతులు నారాయణపూర్ గ్రామంలోని శివాలయం కాలక్షేపమంటపం లో యోగా శిక్షణ తరగతులు తేదీ 6-4-2026 సోమవారం ఉదయం 6 గంటలకు యోగా శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయి 15 రోజులపాటు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ఈ శిక్షణ తరగతులు జరుగుతాయి. ఈ యోగా శిక్షణ తరగతులను అనుభవశాలి మన గ్రామవాసి దుంపెన రమేష్ గారిచే యోగా శిక్షణ తరగతులు ఉచితంగా నిర్వహించబడతాయి సామాజికపరంగా బలంగా మానసిక ఉల్లాసం శరీర దృఢత్వం పెరుగుతుంది ఎన్నో రోగాలకు సంజీవినిలా పనిచేస్తుంది గ్రామంలో చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు యోగా చేసుకోవడం ఒక అభ్యాసంగా మారితే గట్టి మనిషిగా ఎదగడం ఖాయం ఇట్టి శిక్షణా తరగతులను గ్రామపంచాయతీ పాలకవర్గం ఏర్పాటు చేసిందన్నారు.

# డంపింగ్ యార్డ్ వద్దంటూ...బిజెపి నేతల దీక్షలు

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 6 :** హుజురాబాద్ మండలం సిరిసపల్లి శివారులో రాష్ట్ర ప్రభుత్వ నిర్మించబోయే డంప్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం భారతీయ జనతా పార్టీ హుజురాబాద్ పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో 24 గంటలపాటు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భం గా సీనియర్ నేత గంగిశెట్టి రాజు మాట్లాడుతూ..డంపింగ్‌యార్డ్ ఏర్పార్టు ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విరమించు కోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన ఉధృతంచేస్తామని హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ ద్వారా కాలుష్యం విపరీతంగా వస్తుందని ప్రజలు బతికే పరిస్థితి ఇంకా ఉండ



బోదని అన్నారు. ప్రజల ప్రాణాలతో ఆడుకోవద్దని, వెంటనే దీనిపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా దీనిపై స్పందించారని, డంపింగ్ యార్డ్‌ను నిర్మించవద్దని ఆయన కూడా డిమాండ్ చేసినట్టు తెలిపారు. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, మండల అధ్యక్షులు పారుపల్లి కొండల్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల నిర్మలరెడ్డి, కందుగుల సర్పంచ్ ముప్పు మహేష్, కౌన్సిలర్లు పంజాల మనోజ్, కోలుగురి సుమలత, తుర్పాటి లక్ష్మీ దుర్గ, బిజెపి మాజీ మండల పట్టణ అధ్యక్షులు రాముల కుమార్, గంగిశెట్టి రాజు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, దామెర అనురాగ్ రోహిత్, మంచికట్ల మురళి, పడారి సుమన్, చైతన్య రెడ్డి, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, పెరుమళ్ళ దేవా గౌడ్ వాసాల చిరంజీవి, భాషబోయిన శ్రీనివాస్, మోడపు వినయ్, బైరెడ్డి సంపత్ రెడ్డి, పంజాల రాజేష్, యాంసాని శశిధర్, బోరగాల సారయ్య, గోవిందుల భాస్కర్, గంట సంపత్, గొట్టే రవీందర్, క్యాస వెంకటేష్, పట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 11న కందుగులలో విరాట్ హిందూ సమ్మేళనం

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 6 :** హుజురాబాద్ మండలం కందుగులలో ఈనెల 11న విరాట్ హిందూ సమ్మేళనం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అందరూ కుటుంబ సభ్యులతో హాజరై విజయవంతం చేయాలని సమ్మేళనం కార్యదర్శి కంకణాల రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన దీనికి సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా విరాట్ హిందూ



సమ్మేళనం జరుగుతోందని తెలిపారు. ఆర్ఎస్ఎస్ గొప్ప సంస్థ అని, హిందుత్వ, సంస్కృతి సాంప్రదాయాలను చరిత్రను పరిరక్షించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఆర్ఎస్ఎస్ లక్షలాదిమంది కార్యకర్తలతో పనిచేస్తుందని, దేశ రక్షణకు, దేశ సంక్షేమం కోసం ప్రజలను చైతన్యం చేసే పనిలో సైనికులు లాంటి కార్యకర్తలు పని చేస్తున్నారని ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ ఒక మత సంస్థ కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విరాట్ హిందూ సమ్మేళనం సమితి అధ్యక్షులు కొండం రాజేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు జాలి రాఘవరెడ్డి, గ్రామ సర్పంచ్ ముప్పు మహేష్, ఉపాధ్యక్షులు కుసుమ రాజకుమార్, కమటం వినీత్ తదితరులు పాల్గొన్నారు.

### గజ సింగవరంలో అంగరంగ వైభవంగా

# శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం

**-టెస్కబ్ మాజీ చైర్మన్ కొండూరు రవీందర్రావు ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 06 :** గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో శ్రీ రామలింగేశ్వర పునః ప్రతిష్ట శ్రీ సీతారాముల నూతన విగ్రముల ప్రతిష్ట కల్యాణ మహోత్సవ కార్యక్రమాలు కన్నుల పండగగా జరిగాయి. సోమ వారం ఉదయం 9:05గంటలకు వృషభ లగ్నపుష్కరాంశ సుముహూర్తమున శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది శ్రీ రామలింగేశ్వర ఆంజనేయ పంచాయతన శ్రీ వేంకటేశ్వర ఆలయ నవగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలన్ని టేస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు ఆధ్వర్యంలో



కల్యాణ మహోత్సవం జరిగింది, అనంతరం పాల్గొన్న భక్తకోటికి తీర్థ ప్రసాదాలు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు .శ్రీకళ్యాణ మహోత్సవం గ్రామ సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల శంకర్ రెడ్డి ఉపసర్పంచ్ భాస్కర్‌దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు. స్వామి వారిని డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహన్ రెడ్డి సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి సీఐ వెంకటేష్ ఎస్సై అనిల్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ కళాచక్రపాణి. ఎల్లారెడ్డిపేట మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కృష్ణారెడ్డి అర్చకులు బుగ్గ కృష్ణమూర్తి శర్మ నాయకులు దయాకర్ రావు. బాబు వెంకట్ స్వామిగౌడ్ బండారి బాల్ రెడ్డి వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.



## ఐకెపి సెంటర్‌ను ఏర్పాటు చేయాలని వినతి



**చురకలు విలేకరి,జగిత్యాల,ఏప్రిల్ 6 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మై విలేజ్ షో, బిగ్బాస్ ఫేమ్ గంగవ్వ హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా మల్యాల మండలం తాటిపల్లి గ్రామ శివారులో ప్రభుత్వ భూమిలో ఐకెపి సెంటర్ ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ తో కలిసి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజాగౌడ్ కు వినతిపత్రం సమర్పించారు. గంగవ్వను చూసేందుకు అభిమానులతో పాటు అధికారులు కూడా ఆసక్తి చూపగా, కలెక్టరేట్ ప్రాంగణం సెల్ఫీలు, ఫోటోలతో కిక్కిరిసిపోయింది. గ్రామ సమస్యపై స్పందించిన అదనపు కలెక్టర్, వారం రోజుల్లో పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,ఏప్రిల్ 6 :** ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జగిత్యాల ఫుడ్ సెఫ్టీ అధికారి అనూష అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కమిషన్ ఫుడ్ సేఫ్టీ ఆదేశాల మేరకు "ఆరోగ్య వారం" కార్యక్రమంలో భాగంగా నాణ్యమైన ఆ హార పదార్థాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ పాత బస్టాండ్ స్టేడియం నుండి తహసీల్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఫుడ్ సెఫ్టీ అధికారి అనూష మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,వ్యాపారులు, హోటళ్ల నిర్వహకులు,వీధి వ్యాపారులు నిబంధనలకు అనుగుణంగా తినుబండరాలను తయారు చేయాలని సూచించారు.

## ఉపాధి హామీ పథకమును సద్వినియోగం చేసుకోండి

**-సర్పంచ్ చిందం మహేష్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 6 :** ఉపాధి హామీ పథకమును సద్వినియోగం చేసుకోవాలని రామగిరి మండలం పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్ కోరారు. గ్రామ అభివృద్ధి దిశలో భాగంగా ఉపాధి హామీ పథకం పనిచేస్తుందన్నారు. గ్రామంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఈ పథకం ముఖ్య పాత్ర పోషిస్తోందని వారు తెలిపారు. గ్రామంలో రోడ్లు,కాలువల మరమ్మతులు వంటి అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని,ఈ పనుల ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధి కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు,పేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. అలాగే పనుల పారదర్శకతకు ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నామని ,ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు వార్డు సభ్యులు ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# త్రిస్సూర్ జిల్లాల్లో మంత్రి శ్రీధర్‌బాబు సుడిగాలి ప్రచారం



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 6 : శాసనసభ ఎన్నికలు జరుగుతున్న కేరళం లోని త్రిస్సూర్ జిల్లాలో సోమవారం నాడు తెలంగాణా ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహిచారు. త్రిస్సూర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జోసెఫ్ తాజెట్ తో కలిసి ఆయన రెండ్రోజులుగా ఒల్లూర్, నట్టిక, కైపమండలం, పుదుక్కాడ్, చలకుడి, కోడుంగల్లూర్, మనలూర్ తదితర అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులతో కలిసి ప్రచార కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. త్రిస్సూర్ జిల్లాలో 13 శాసనసభ నియోజకవర్గాలు ఉండగా 2021 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యుడిఎఫ్ కేవలం రెండు స్థానాలను మాత్రమే దక్కించుకుంది. ఈ సారి అధికార ఎల్డీఎఫ్ తీవ్ర స్థాయిలో ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంటున్న నేపథ్యంలో త్రిస్సూర్ జిల్లాలో కాంగ్రెస్ మెజారిటీ సీట్లను దక్కించుకునే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. పగలంతా ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉంటున్న శ్రీధర్ బాబు రాత్రి వేళల్లో త్రిస్సూర్ కాంగ్రెస్ సీనియర్ నేతలతో పలుదఫాలు సమావేశాలు నిర్వహించారు. పార్టీ గెలుపునకు అందరూ ఐకమత్యంగా కలిసి పనిచేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. సోమవారం నాడు మహారాష్ట్రలోని పశ్చిమ నాగపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే, నాగపూర్ డిసిసి అధ్యక్షుడైన వికాస్ ఠాక్రే శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల ప్రచారం తీరుతెన్నులపై చర్చించారు.

### ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను

# సద్వినియోగం చేసుకోండి : జిఎం లు



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 6 : సింగరేణి సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని,ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, లు అన్నారు.సోమవారం స్థానిక విటిసి లోని స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ నందు సింగరేణి సంస్థ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో 30మంది అభ్యర్థులకు రెండు వారాల పాటు నిర్వహించే ఉచిత డ్రోన్ టెక్నీషియన్ నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు ముఖ్య అతిథులుగా పాల్గొని,శిక్షణ తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం కూడా ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచు కోవాలని, సమీప గ్రామాల అభివృద్ధి కోసం ఉపాధి అవకాశాలు పెంచడానికి సింగరేణి సంస్థ సి.ఎస్.ఆర్ లో భాగంగా ఈ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని,ముందుముందు డ్రోన్ టెక్నాలజీ ఉపయోగం చాలా అవసరమని,స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా బలోపేతం కావలని అన్నారు.అనంతరం మోడల్ రూమ్, నూతనంగా నిర్మిస్తున్న ట్రైనింగ్ గ్యాలరీ లను సందర్శించి, పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్టోటు జిఎం బి.వి. సత్య నారాయణ, మేనేజర్ సుజీత్, డివై ఎస్ఇ శ్రీనివాస్, శిక్షకులు వెంకటేశ్వర రావు, అభ్యర్థులు పాల్గొన్నారు.

### పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్

# సందర్శించిన పెద్దపల్లి డీసీపీ




చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి) ఏప్రిల్ 6 : పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి , పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ , సీఐ ప్రవీణ్ కుమార్ తో కలిసి పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా డీసీపీ స్టేషన్ పరిసరాలను పరిశీలిమచడంతో పాటు, స్టేషన్ భౌగోళిక పరిస్థితులు, సిబ్బంది పనితీరు, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి సిబ్బంది కి ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొని, పోలీస్ స్టేషన్ రికార్డ్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై డీసీపీ ఆరా తీయడంతో పాటు నేరాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలను ఎస్ ఐ మల్లేష్ ని అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను సందర్శించాలని, నేరాల నియంత్రణ కి ఇన్ఫర్మేషన్ వ్యవస్థ నీ పటిష్టం చేసుకోవాలని,ప్రాపర్టీ సంబంధించిన నేరస్థులు, నేరాలపై, మారుమూల ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు, సిబ్బంది కి సూచించారు.

### ఉపాధి హామీ కూలీలకు

# మజ్జిగ పంపిణీ చేసిన సర్పంచ్



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 6 : రామగిరి మండలం కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఉపాధి హామీ కూలీలకు మజ్జిగను పంపిణీ చేశారు.ఉపాధి హామీ పనులను పర్యవేక్షించి ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి చేయడం జరిగింది. రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ఉపాధి హామీ పనులు సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి పరిశీలించారు. గ్రామ అభివృద్ధి దిశగా ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.పనుల్లో పారదర్శకత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ఎలాంటి అవకతవకలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ నిర్వహిస్తు న్నామని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఉపాధి హామీ కార్మికులకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లుశ్రీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కొమురయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

**-నిరంతరం అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ**

**-సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక**

చురకలు ప్రతినిధి కరీంనగర్, ఏప్రిల్ 6 : జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాలశాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్.ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూటీని చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరి చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని,ఏప్రిల్ మాసంలో అక్రెడిటేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని,కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు.అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేయడం జరుగుతుందని,కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకో వాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

### ఈనెల 10 నుంచి 25 వరకు

# కేసీఆర్ కప్ క్రికెట్ పోటీలు

**-ప్రతి గ్రామంలోని క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తీసుకురండి**

**-కేసీఆర్ క్రీడా స్ఫూర్తిని సీఎం రేవంత్ రెడ్డి కొనసాగించాలి**

**-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎం.పీ. బోయినపల్లి వినోద్ కుమార్**




చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 6 : రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈనెల 10 నుంచి 25వ తేదీ వరకు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్స్ జరగనున్నాయని, ఈ క్రికెట్ టోర్నమెంట్ ను దిగ్విజయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ క్రీడాకారులకు, యువతకు, ప్రజలకు పిలుపునిచ్చారు.సోమవారం సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్ లో వినోద్ కుమార్ కెసిఆర్ కప్ క్రికెట్ పోటీల పోస్టర్స్ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలోని రెండు మున్సిపాలిటీలు, 12 మండలాల నుంచి 157 జట్లు 175 మ్యాచ్ లను ఆడుతాయని, ఇందులో 2512 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని 12 వేల గ్రామాల్లో ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారని, యువకులు ప్రతినిత్యం ఆట పోటీల్లో భాగం పంచుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు కృషి చేశారని వినోద్ కుమార్ పేర్కొన్నారు. అయితే గత రెండున్నర సంవత్సరాల నుంచి గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు మురికి కూపాలుగా మారి పిచ్చి మొక్కలతో నిండిపోయాయని వినోద్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణం గ్రామాల్లోని క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తీసుకొని రావాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చూపిన క్రీడా స్ఫూర్తిని సీఎం రేవంత్ రెడ్డి కొనసాగించాలని వినోద్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళ చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్స్, సెస్ డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

